
# 1mg క్విక్ పిక్

## కొరోనా వైరస్: ప్యాకేజీలను స్వీకరించడానికి సురక్షితమైన పద్ధతి ఏంటి?






కొత్త తరహా వైరస్ అయిన ఈ కరోనావైరస్ కొన్ని గంటలు లేదా చాలా రోజుల వరకు వస్తువులు / ఉపరితలాలపై ఉంటుంది, ఇది ఉష్ణోగ్రత లేదా పర్యావరణం యొక్క తేమ వంటి వివిధ పరిస్థితులను బట్టి ఉంటుంది.

# నేను నాకు సంబంధించిన ప్యాకేజీలను శుద్ధిపరచాల్సిన అవసరం ఉందా?

CDC సలహాల** ప్రకారం "స్వయం సంరక్షణ" లో ప్యాకేజీలను శుద్ధిపరచడానికి సంబంధించిన ఎలాంటి మార్గదర్శకాలు లేవు. దీని యొక్క సార్వత్రిక సలహా ఏమిటి అంటే తరచుగా చేతులను శుభ్రపరచుకోవడం మరియు ప్రజలతో సన్నిహిత సంబంధాలు లేకుండా దూరంగా ఉండటం.



మీ చేతులను తరచుగా కడగాలి




వ్యక్తులతో సన్నిహిత సంబంధాన్ని నివారించండి

**మరింత అప్రమత్తత అవసరం**

# మీరు ఆర్డర్లు ఇచ్చినప్పుడు




- మీరు ఒక క్రమ పద్ధతిలో ఒక జాబితాను తయారు చేసుకుని కొనుగోలు సాగించడం మంచిది

- ఆన్లైన్ విధానాన్ని పాటించడం మంచిది. నేరుగా నగదు లేదా కార్డ్స్ ద్వారా లావాదేవీలను మానివేయడం మంచిది

- వీలైతే, ఒక కుంటుంబానికి సంబంధించిన అన్ని ఆర్డర్లను ఒక్కరే ఇవ్వడం మంచిది

# మీ ఆర్డర్ ను స్వీకరించేటపుడు

- డెలివరీ చేసే వ్యక్తి నుండి కనీసం 1 మీటర్ దూరాన్ని (సుమారుగా ఒక చేతి పొడవు దూరం) పాటించండి

- మీరు డెలివరీ చేసే వ్యక్తిని ప్యాకేజీలను మీ ఇంటి ప్రధాన ద్వారం వద్ద వదిలి వెళ్లమని కోరవచ్చు (ఈ పద్ధతి వారికి కూడా క్షేమకరం)

- అందుబాటులో ఉంటే గనక స్పర్శ రహిత డెలివరీ పద్ధతిని ఎంచుకోవాలి

- ఏ ప్యాకేజీ అయినా ఇంటికి సంబంధించిన ఒక వ్యక్తి మాత్రమే స్వీకరించాలి

- మీకు వీలైతే ప్యాకేజీ యొక్క బయటి కవరును తీసివేసి నేరుగా చెత్తబుట్టలో పారవేయండి

- మీరు ప్యాకేజీలను మీ బట్టలకు తాకే విధంగా పట్టుకోకూడదు

# మీ ఆర్డర్ ను స్వీకరించిన తర్వాత



• ప్యాకేజీని మరొకరి చేతికి పట్టుకునేందుకు ఇవ్వకూడదు


• మీ ప్యాకేజీని ఉంచడానికి ఏదైనా ఒక స్థలాన్ని ఎంచుకోవాలి. పెట్టిన స్థలం నుండి తీసి వేరే స్థలానికి ప్యాకేజీని మార్చకూడదు

• మీరు ప్యాకేజీని తీసుకున్న మరియు తెరచిన తర్వాత చేతులను శుభ్రపరచుకోవాలి

• ప్యాకేజీలకు సంబంధించిన  చర్యలో పాల్గొంటున్నప్పుడు అందుబాటులో హాండ్ శానిటైజర్ ను ఉంచుకోవాలి

# 1mg సూపర్ చిట్కా

మీ ప్యాకేజీలను మీరు అందుకునే సమయంలో, “తరచుగా స్పర్శకు గురయ్యే ప్రదేశాలను” ముట్టుకోకుండా ఉండాలి. ఉదాహరణకు లిఫ్ట్ బటన్, ఇంటి ప్రధాన ద్వారానికి ఉండే  గొళ్ళెం లేదా ప్యాకేజీ అందిందని టచ్ స్క్రీన్ పెన్ తో సంతకం చేయడం వంటివి మానుకోవాలి.



**సూచనలు :**
*https://www.who.int/news-room/q-a-detail/q-a-coronaviruses
**https://www.cdc.gov/coronavirus/2019-ncov/prepare/prevention.html


# క్లుప్తంగా చెప్పాలంటే



ఆన్లైన్ విధానం
ద్వారా
లావాదేవీలు
చేయడం మంచిది



మీ ప్యాకేజీ
యొక్క బయటి
కవర్ ను వెంటనే
తొలగించి
పారవేయండి



తర్వాత మీ చేతులను
పరిశుభ్రంగా
కడుక్కోవాలి

1mg

# Bringing Care to Health

Translation partner
Multibhashi
Language Learning Simplified

Download the 1mg App

Google Play | App Store

www.1mg.com